క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

సుల్తానాబాద్: పట్టణంతోపాటు నారాయణ పూర్ గ్రామంలో మరమ్మతు చేస్తున్నందున శనివారం 9 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని ట్రాన్స్కో ఏఈ కిషోర్ తెలిపారు.

మంథని: విద్యుత్ ఉప కేంద్రాల అత్యవసర మరమ్మతు దృష్ట్యా శనివారం మంథని, గుంజపడుగు, నాగారంలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ రాజ్‌కుమార్ తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి 10 గంటల వరకు ఉండదన్నారు.

ఫెర్టిలైజర్‌సిటీ: రామగుండం కార్పొరేషన్ 39వ డివిజన్ గౌతమినగర్ సబ్ స్టేషన్ పరిధిలో మరమ్మతు దృష్ట్యా గౌతమినగర్, ఖాజీపల్లి, ద్వారకానగర్, చంద్రశేఖర్‌నగర్, ఎల్కలపల్లి గేట్, లక్ష్మీపురం గ్రామాల్లో శనివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయముంటుందని గోదావరిఖని ఏడీఈ వెంకటేశ్వర్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

జూలపల్లి(ఎలిగేడు): లోకపేట సబ్ స్టేషన్ పరిధిలో వార్షిక మరమ్మతు దృష్ట్యా సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ట్రాన్స్‌కో ఏఏఈ తెలిపారు. శనివారం ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు ఉండదన్నారు.

సోలార్ లైట్లు బిగింపు

రామగుండం: ఎన్టీపీసీ ప్రభావిత గ్రామాలైన మల్యాలపల్లి, కుందనపల్లి, మొగల్‌పహాడ్ గ్రామాల్లో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ ఠాకూర్ ఆదేశాల మేరకు సీఎస్ఆర్ నిధులతో ముఖ్య కూడళ్లు, వీధి స్తంభాలకు సోలార్ లైట్లు బిగించారు. కుందనపల్లి అనుబంధ గ్రామమైన అక్బర్‌నగర్‌లో సైతం సోలార్ లైట్లు బిగించాలని స్థానికులు కోరుతున్నారు.

పెద్దమ్మ దేవాలయ ప్రాంగణంలో బోరుబావి

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని కుందనపల్లి గ్రామ శివారులో ముదిరాజ్ కులస్తుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మ దేవాలయ ప్రాంగణంలో భక్తుల సౌకర్యార్థం రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ సొంత ఖర్చులతో నూతన బోరుబావి వేయించారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కాంతాల శ్రీనివాస్‌రెడ్డి, సంగణవేణి శేఖర్, సుంకరి రవి, జక్కుల నారాయణ, బుర్ర వెంకటేశ్‌గౌడ్ తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.

వీధి దీపాల్లేక ఇబ్బందులు

పాలకుర్తి: మండల కేంద్రం నుంచి బసంత్‌నగర్‌లోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల వరకు గల మండల ప్రధాన రహదారిపై వీధి దీపాలు ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ యూత్ విభాగం మండల అధ్యక్షుడు మాదాసు అరవింద్ శుక్రవారం ఎంపీడీవో రామ్మోహనాచారికి వినతిపత్రం అందజేశారు. ఏడాదికాలంగా ప్రధాన రహదారిపై దీపాల్లేక వాహనదారులు, పాదచారులు చీకట్లో తీవ్ర అవస్థలు పడుతూ ప్రమాదాల బారిన పడుతున్నారన్నారు.

వాహనాలు తనిఖీ

ఓదెల: మడక, కనగర్తి గ్రామాల్లో పొత్కపల్లి ఎస్సై రమేశ్ ఆధ్వర్యంలో శుక్రవారం వాహనాలను తనిఖీ చేశారు. ఆయా గ్రామాల నుంచి సుల్తానాబాద్‌కు వెళ్లే అనుమతి లేని పలు వాహనాలకు జరిమానా విధించారు.

అంబేడ్కర్ జయంతి ఏర్పాట్లపై సమీక్ష

రామగిరి: ఈనెల 14న సెంటినరికాలనీ రాణి రుద్రమదేవి క్రీడాప్రాంగణంలో నిర్వహించనున్న అంబేడ్కర్ జయంతి వేడుకల ఏర్పాట్లపై శుక్రవారం జీఎం నరేంద్ర సుధాకర్‌రావు సమీక్ష సమావేశం నిర్వహించారు. జీఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వాహక కమిటీ సభ్యులు, ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘాల ప్రతినిధులు, అధికారులతో సమీక్ష నిర్వహించారు. జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని, అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. సీఈఆర్ క్లబ్‌లో వేడుకలు నిర్వహించేందుకు తగిన ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఏరియా ఇంజనీర్ వై.వి.శేఖర్‌బాబు, ఎస్‌వోటూ జీఎంలు సత్యనారాయణ, బి.వి.సత్యనారాయణ, అధికారులు చంద్రశేఖర్, రాజేంద్రకుమార్, సుదర్శనం, జనార్దన్‌రెడ్డి, ఐలయ్య, ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘల ప్రతినిధులు బాలంకూస్, దూప్‌సింగ్ పాల్గొన్నారు.

ఘనంగా నిర్వహించాలి

గోదావరిఖని: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతిని ఈనెల 14న ఘనంగా నిర్వహించాలని ఆర్జీ–1 జీఎం లలిత్‌కుమార్ ఆదేశించారు. శుక్రవారం జీఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో పలు విభాగాల అధికారులు, ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఎస్‌ఓటూ జీఎం గోపాల్‌సింగ్, ఏరియా ఇంజినీర్ డీవీరావు, డీజీఎం పర్సనల్ కిరణ్‌బాబు, వర్క్‌షాప్ డీజీఎం జితేందర్‌సింగ్, సివిల్ ఎస్ఈ వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

14న సమతా ర్యాలీ

గోదావరిఖని: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకొని దళిత యువజన ఐక్యవేదిక ఆధ్వర్యంలో సమతా ర్యాలీ నిర్వహించనున్నట్లు మాజీ ఎమ్మెల్యే కాసిపేట లింగయ్య, దళిత సంఘాల నాయకుడు గుమ్మడి కుమారస్వామి తెలిపారు. స్థానిక ప్రెస్ క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దళితుల ఐక్యతను చాటి చెప్పడానికి ఈనెల 14న స్థానిక ఫైవ్‌ఇంక్లయిన్ చౌరస్తా నుంచి ప్రధాన చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించనున్నట్లు చెప్పారు.


పెద్దపల్లిరూరల్: మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి తదితరులు


రామగిరి: నివాళి అర్పించిన జీఎంలు సుధాకర్‌రావు, నాగేశ్వరరావు


మంథని: పూలే విగ్రహం వద్ద నివాళి అర్పిస్తున్న పుట్ట మధు

జ్యోతిరావుపూలేకు నివాళి

జిల్లాలో జ్యోతిరావుపూలే జయంతిని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అంటరానితనం, కుల వివక్ష నిర్మూలనకు పూలే అలుపెరుగని పోరాటం చేశారని పలువురు అన్నారు. నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు. – సాక్షి నెట్‌వర్క్


గోదావరిఖని: నివాళి అర్పిస్తున్న జీఎం లలిత్‌కుమార్ తదితరులు


గోదావరిఖనిటౌన్: నివాళి అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్


కాల్వశ్రీరాంపూర్ అంబేడ్కర్ చౌరస్తాలో నివాళి అర్పిస్తున్న మాజీ ఎంపీపీ సారయ్యగౌడ్


సుల్తానాబాద్: చిత్రపటానికి పూలమాల వేస్తున్న నాయకులు


యైటింక్లయిన్‌కాలనీ: నివాళి అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు


కోల్‌సిటీ: పూలే చిత్రపటానికి పూలమాల వేస్తున్న డిప్యూటీ కమిషనర్ వెంకటస్వామి


ఎలిగేడులో..


రామగుండం: నివాళి అర్పిస్తున్న అంబేడ్కర్ సంఘం నాయకులు


ధర్మారం: తహసీల్ కార్యాలయంలో..


జూలపల్లి: బాలరాజుపల్లెలో..

ఎఫ్ఏ-2 తుది పరీక్షలు ప్రారంభం

సుల్తానాబాద్: ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఒకటో తరగతి నుంచి 9వతరగతి వరకు పరీక్షలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఈనెల 17 వరకు పరీక్షలు కొనసాగుతాయని డీఈవో మాధవి తెలిపారు. ఎఫ్ఏ-2 తుది పరీక్షలు కొనసాగనున్నాయి. రెండో శనివారం సైతం పరీక్ష నిర్వహణకు వర్కింగ్ డేగా ప్రభుత్వం ప్రకటించింది. ఈనెల 14న అంబేడ్కర్ జయంతి ఉన్నందున ఆ ఒక్కరోజు మాత్రం సెలవును ప్రకటించింది.

23న తల్లిదండ్రులతో సమావేశం

ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థుల తల్లిదండ్రులతో ఈనెల 23న అదే పాఠశాలలో సమావేశం నిర్వహించి విద్యార్థుల మార్కుల జాబితాను సబ్జెక్టులవారీగా వివరించనున్నారు. విద్యార్థులు సాధించిన మార్కులు ఐఎస్ఎంఎస్ పోర్టల్‌లో నమోదు చేయనున్నారు. ఈనెల 21 వరకు విద్యార్థులు రాసిన పరీక్షలను మూల్యాంకనం చేయనున్నారు.


సుల్తానాబాద్‌లో పరీక్షలు రాస్తున్న విద్యార్థులు

22న ప్రోగ్రెస్ పంపిణీ, 23న తల్లిదండ్రులతో సమావేశం, 24న లాస్ట్ వర్కింగ్ డే ప్రకటించనున్నారు. అనంతరం వేసవి సెలవులు.

81,750 మంది విద్యార్థులు

జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలాలు, కేజీబీవీలు, మోడల్ స్కూల్, గురుకుల పాఠశాల, రెసిడెన్షియల్ పాఠశాల, సెమీ రెసిడెన్షియల్ పాఠశాల, మైనార్టీ స్కూల్లో చదువుతున్న 43,750 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారు. ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్న సుమారు 38వేల మంది ఈ పరీక్షలు హాజరవుతున్నట్లు ఎగ్జామినేషన్ ఇన్‌చార్జి హనుమంతు తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు జరగనున్నాయి.

పేదలకు సన్న బియ్యమిచ్చేది బీజేపీ ప్రభుత్వమే..

గోదావరిఖనిటౌన్: రాష్ట్రంలో రేషన్ దుకాణాల ద్వారా ఒక్కొక్కరికి 5 కిలోల చొప్పున సన్న బియ్యమిచ్చేది బీజేపీ ప్రభుత్వమేనని, కాని కాంగ్రెస్ ప్రభుత్వ తామే ఇస్తున్నామని గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటని బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసిపేట శివాజీ, మహిళా మోర్చా కార్యదర్శి సోమారపు లావణ్య అన్నారు. స్థానిక 11వ డివిజన్ సంజయ్‌నగర్‌లో బీజేపీ సీనియర్ నాయకుడు బూడిద రమేశ్ ఆధ్వర్యంలో నాయకులు రేషన్ దుకాణం సందర్శించి లబ్ధిదారులతో మాట్లాడారు. బీజేపీ జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు పెద్దపల్లి రవీందర్, జిల్లా కార్యదర్శి మహావాది రామన్న, నాయకులు ములుకుంట్ల రజిత, గోపగోని నవీన్‌గౌడ్, గాదె రాజమల్లుగౌడ్, శ్రావణ్, ఎల్లమ్మ, మధునమ్మ, మల్లమ్మ, రజిత, సుజాత తదితరులు పాల్గొన్నారు.

జూలపల్లి: తెలంగాణలో ప్రజలకు రేషన్ షాపుల ద్వారా పంపిణీ చేస్తున్న ఉచిత బియ్యం పథకం కేంద్ర ప్రభుత్వందేనని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు అమరగాని ప్రదీప్‌కుమార్‌గౌడ్ అన్నారు. బీజేపీ ఆవిర్భావ వేడుకల్లో భాగంగా శుక్రవారం బాలరాజుపల్లిలో చలో గావ్, చలో బస్తీ కార్యక్రమాన్ని నిర్వహించారు. నాయకులు తీగెల అశోక్‌గౌడ్, ఐలయ్య, సంకెన్ల నర్సయ్య, ఓదెలు తదితరులు పాల్గొన్నారు.


గోదావరిఖనిటౌన్: మాట్లాడుతున్న నాయకులు

మంథని: ప్రధాని చిత్రపటాన్ని రేషన్ దుకాణాల్లో ఏర్పాటు చేసేలా డీలర్లకు సూచనలు చేయాలని బీజేపీ నాయకులు కోరారు. శుక్రవారం ఆర్డీవో సురేశ్‌కు వినతిపత్రం అందించారు. వీరబోయిన రాజేందర్, సబ్బని సంతోష్, తోట మధుకర్, నారమల్ల కృష్ణ, బూడిద రాజు తదితరులున్నారు.

జూలపల్లి(ఎలిగేడు): ధూళికట్టలో బీజేపీ ఆధ్వర్యంలో చలో గావ్, చలో బస్తీ కార్యక్రమాన్ని జిల్లా నాయకుడు గర్రెపెల్లి నారాయణ స్వామి నిర్వహించారు. స్థానిక దళితవాడలో సహపంక్తి భోజనాలు చేశారు. ఎర్రోల్ల మల్లేశం, పూర జగన్నాథరావు, మల్లారపు అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

ఓదెల: కొలనూర్ గ్రామంలో శుక్రవారం బీజేపీ నాయకులు బస్తీ చలో కార్యక్రమాన్ని నిర్వహించారు. కొంగర అనిల్, కర్రె ప్రభాకర్‌రెడ్డి, పుల్ల సదయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీతో దేశంలో మత విద్వేషాలు

రామగుండం: భారతీయ జనతా పార్టీ, ఎన్డీయే సర్కార్ దేశంలో ప్రజల మధ్య మత విద్వేషాలు రెచ్చగొడుతూ కుట్రపూరిత విద్వేషాలకు తెర లేపుతోందని కాంగ్రెస్ రామగుండం పట్టణ అధ్యక్షుడు ఈదునూరి హరిప్రసాద్ ఆరోపించారు. శుక్రవారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రతినిధులు ఇసంపెల్లి అంజులు, సిరిశెట్టి సతీశ్‌గౌడ్, మహ్మద్ ఉస్మాన్‌షరీఫ్, అప్సర్, ఓడెల రాజమౌళి, సాదు రమేశ్ తదితరులున్నారు.

రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత

యైటింక్లయిన్‌కాలనీ: రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కాంగ్రెస్ కాలనీ పట్టణ అధ్యక్షుడు గుండేటి రాజేశ్ అన్నారు. శుక్రవారం కాలనీలో నిర్వహించిన కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశంలో మాట్లాడారు. జిల్లా కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ మారెల్లి రాజిరెడ్డి, నాయకులు శంకర్ నాయక్, సాగంటి శంకర్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న హరిప్రసాద్

నేటి నుంచి పాదయాత్ర

గోదావరిఖని: భారత రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర ఈనెల 12 నుంచి వారం రోజులపాటు నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ నాయకులు బొంతల రాజేశ్, తిప్పారపు శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నాయకులు కొలిపాక సుజాత, పెద్దెల్లి తేజస్విని, నాయిని ఓదెలు, గుండేటి శంకర్, పెద్దెల్లి ప్రకాశ్, అల్లి శంకర్, ఆడెపు రవి తదితరులు పాల్గొన్నారు.

రౌడీషీటర్ల బైండోవర్

ధర్మారం: వివిధ గ్రామాలకు చెందిన పలువురు రౌడీషీటర్లను శుక్రవారం తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశామని ఎస్సై లక్ష్మణ్ తెలిపారు. ఇందులో పి.రాజయ్య, పి.శ్రీనివాస్, పి.చంద్రశేఖర్, పి.సత్తయ్య, కె.వేణుమాధవ్, ఆర్.మల్లేశం, డి.జనార్దన్ ఉన్నారని ఎస్సై పేర్కొన్నారు. నేరప్రవృత్తిని మార్చుకోవాలని, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పాడొద్దనే ఉద్దేశంతో బైండోవర్ చేశామని ఆయన తెలిపారు.

సూచిక ఏర్పాటు

ఫెర్టిలైజర్‌సిటీ: రామగుండం కార్పొరేషన్ 39వ డివిజన్ గౌతమినగర్ సెంట్రల్ లైటింగ్ నిర్మాణ పనులు జరుగుతుండగా.. గుత్తేదారు గుంతను తవ్వి వదిలేయడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని గురువారం సాక్షిలో కథనం ప్రచురితమైంది. స్పందించిన గుత్తేదారు సూచికను ఏర్పాటు చేశారు.



సెలవు దినాల్లో దరఖాస్తుల స్వీకరణ

సుల్తానాబాద్: ప్రభుత్వ సెలవు దినాల్లో సైతం ప్రజాపాలన కౌంటర్లలో దరఖాస్తులు స్వీకరిస్తామని ఎంపీడీవో దివ్యదర్శన్‌రావు తెలిపారు. ఈనెల 12, 13, 14ల్లో సెలవు దినాల్లో సైతం ఎంపీడీవో కార్యాలయంలో దరఖాస్తులను స్వీకరించేందుకు సిబ్బంది అందుబాటులో ఉంటారని, ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

జూలపల్లి: రాజీవ్ యువ వికాసం దరఖాస్తులను సెలవు రోజుల్లో కూడా స్వీకరించేందుకు ఎంపీడీవో కార్యాలయాల్లో కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు ఎంపీవో అనిల్‌రెడ్డి తెలిపారు.

జిల్లా వైద్యాధికారుల పేరుతో డబ్బులు వసూలు

జ్యోతినగర్: జిల్లా వైద్యాధికారుల పేరుతో ఓ వ్యక్తి డబ్బులు వసూలు చేస్తున్నట్లు సమాచారం. రామగుండం కార్పొరేషన్ ఐదో డివిజన్ మల్కాపూర్ గ్రామంలో ఓ ప్రథమ చికిత్స కేంద్రం నిర్వాహకుడి వద్ద అనధికారంగా వైద్యం అందిస్తున్న పేరుతో పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేసినట్లు తెలిసింది. ఓ పత్రిక పేరుతో చలామణి అయ్యే వ్యక్తి ప్రథమ చికిత్సం కేంద్రం నడుపుతున్న వ్యక్తితో సంబంధాలు ఏర్పరుచుకొని ప్రజల వద్ద ధ్రువీకరణ పత్రాల పేరుతో డబ్బులను యథేచ్ఛగా వసూలు చేస్తున్న విషయం ఈ ప్రాంతంలో చర్చనీయాంశంగా మారింది. సంబంధిత విభాగంతోపాటు సదరు పేరుతో డబ్బులు చేస్తున్న వ్యక్తిని గుర్తించి చర్యలు తీసుకోవాలని వైద్య ఆరోగ్య సిబ్బంది అధికారులను స్థానిక ప్రజలు కోరుతున్నారు.

ఆయన చూపు సజీవం

కోల్‌సిటీ: నీలం ఐలయ్య(48) మరణించిన తర్వాత కూడా ఆయన రెండు కళ్లు మరో ఇద్దరు అంధులకు వెలుగులు ప్రసాదించేలా దానం చేసి అందరికీ స్ఫూర్తిగా నిలిచారు. గోదావరిఖనికి చెందిన సామాజిక సేవకుడు, జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ(సీడబ్ల్యూసీ) సభ్యులు, రాష్ట్ర చేయూత ఫౌండేషన్ ఫర్ ఆర్గాన్ ట్రాన్స్ ప్లాంటేషన్ వ్యవస్థాపకుడు, యోగా గురువు నీలం ఐలయ్య శుక్రవారం కిడ్నీ సంబంధిత సమస్యలతో శుక్రవారం మృతిచెందాడు. గోదావరిఖని మార్కండేయ కాలనీకి చెందిన ఐలయ్య చాలాకాలంగా కిడ్నీల సమస్యలతో బాధపడుతున్నాడు. కొడుకును బతికించుకోవడానికి 2005లో ఆయన తల్లి రాధమ్మ ఒక కిడ్నీని ఐలయ్యకు దానం చేసింది. శుక్రవారం తెల్లవారుజామున తీవ్ర అస్వస్థతకు గురైన ఐలయ్యను గోదావరిఖని జీజీహెచ్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఆస్పత్రిలో మృతిచెందాడు. ఐలయ్య నేత్రాలను దానం చేస్తే ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించొచ్చని కుటుంబ సభ్యులకు ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్‌నాయక్ అవగాహన కల్పించగా.. దానం చేసేందుకు తల్లి రాధమ్మ, భార్య సుధారాణితోపాటు కూతురు, కుమారుడు ముందుకొచ్చారు. మృతుని నేత్రాలను టెక్నీషియన్ సేకరించి హైదరాబాద్ తరలించారు.


ఐలయ్య(ఫైల్)

రైల్వే పోలీసుల అదుపులో చిన్నారులు

రామగుండం: బిహార్ రాష్ట్రానికి చెందిన ఐదుగురు బాలురను రైల్వే పోలీసులు శుక్రవారం అదుపులోకి తీసుకున్నారు. హైదరాబాద్‌లోని ఓ మదర్సా నుంచి పారిపోయిన బాలురు తమ స్వగ్రామాలకు వెళ్లేందుకు తెలంగాణ ఎక్స్‌ప్రెస్ రైలు ఎక్కారు. టీటీఈ గుర్తించి రామగుండం రైల్వే పోలీసులకు సమాచారం అందించారు. రైలు ఇక్కడకు రాగానే రైల్వే పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వివరాలపై ఆరా తీయగా.. మదర్సాలో 60 మంది ఉండగా, వారి తల్లిదండ్రులు తీసుకెళ్లారని, తమ తల్లిదండ్రులు రాకపోవడంతో తామే అందులోంచి పారిపోయి వస్తున్నామన్నామని బాలురు తెలిపారు. అయితే, సంరక్షణ కోసం స్థానిక తబితా ఆశ్రమానికి పోలీసులు తరలించారు. కుటుంబసభ్యులు, మదర్సా నిర్వాహకులకు సమాచారం అందించినట్లు రైల్వే పోలీసులు పేర్కొన్నారు. జీఆర్పీ ఔట్‌పోస్టు ఇన్‌చార్జి తిరుపతి, ఆర్‌పీఎఫ్ ఏఎస్సై శేఖర్‌రెడ్డి ఉన్నారు.

పార్టీ కోసం పనిచేసేవారికి గుర్తింపు

ధర్మారం: కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం పనిచేసిన కార్యకర్తలకు సముచిత స్థానం లభిస్తుందని ప్రభుత్వ విప్ లక్ష్మణ్‌కుమార్ అన్నారు. ఖిలావనపర్తి గ్రామంలోని శ్రీలక్ష్మినర్సింహస్వామి ఆలయ నూతన పాలకర్గ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి విప్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆలయ కమిటీ చైర్మన్ పోల్‌దాసరి సంతోష్‌తోపాటు పాలకవర్గ డైరెక్టర్లతో ఆలయ ఈవో కాంతారెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్యగౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య రూప్లానాయక్, వైస్ చైర్మన్ అరిగే లింగయ్య తదితరులు పాల్గొన్నారు.


ఆలయ పాలకవర్గాన్ని సన్మానిస్తున్న విప్ లక్ష్మణ్‌కుమార్

హనుమాన్ శోభాయాత్ర



పెద్దపల్లిరూరల్: బొంపల్లి, మేరపల్లిలో శుక్రవారం హనుమాన్ శోభాయాత్ర నిర్వహించారు. హనుమాన్ జయంతిని పురస్కరించుకొని గ్రామ వీధుల్లో జైశ్రీరాం నినాదాలు చేస్తూ స్వాములు నిర్వహించిన యాత్రలో గ్రామస్తులు పాల్గొన్నారు.

రామాలయ నిర్మాణానికి భూమిపూజ

కాల్వశ్రీరాంపూర్: మల్యాల గ్రామంలో శుక్రవారం రామాలయ నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. శ్రీరాముని కరుణాకటాక్షాలు అందరిపై ఉండాలని కోరుకుంటున్నట్లు మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. మాజీ ఎంపీపీ సారయ్యగౌడ్, మాజీ జెడ్పీటీసీలు లంక సదయ్య, గంట రాములు, వంగళ తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మండప నిర్మాణానికి..

ఫెర్టిలైజర్‌సిటీ: రామగుండం కార్పొరేషన్ 39వ డివిజన్ గౌతమినగర్ శ్రీఅయ్యప్పస్వామి దేవాలయం ప్రాంగణంలో శుక్రవారం అన్న ప్రసాద మండప నిర్మాణానికి అర్చకుడు రాంపల్లి మురళీధర్‌శర్మ ఆధ్వర్యంలో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ సతీమణి మనాలి ఠాకూర్ భూమిపూజ నిర్వహించారు. ఆలయ ప్రధాన గురుస్వామి అనుమ భద్రయ్య, బాదే శ్రీనివాస్, అమ్మ రాజు, భక్తులు పాల్గొన్నారు.

ఆలయంలో గీతాహవన యజ్ఞం


పూజలు చేస్తున్న భక్తులు

ధర్మారం: సాయంపేట గ్రామంలోని శ్రీభక్తాంజనేయ ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ మౌనస్వామి దివ్య ఆశీస్సులతో శుక్రవారం 18 హోమ కుండలములతోపాటు సంపూర్ణ గీతాహవన యజ్ఞం నిర్వహించారు. వేద పండుతుల మంత్రోచ్చరణలతో హైమ కుండలం, గీతాహవన యజ్ఞం ఘనంగా జరిగింది.

సమస్యల పరిష్కారానికి పోరాటం

సుల్తానాబాద్: రైస్ మిల్ గుమాస్తాల సమస్యల పరిష్కారానికి పోరాటం చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యంరావు కోరారు. శుక్రవారం పట్టణంలోని పూసల పెద్దమ్మ ఆలయం వద్ద సమావేశం నిర్వహించారు. 15 మందితో నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా ఎరవెల్లి ముత్యంరావు, పురం హరికిషన్‌రావు, ముఖ్య సలహాదారుగా వేగోళం శంకర్‌గౌడ్ అధ్యక్షుడిగా మాతంగి రాజమల్లు, ప్రధాన కార్యదర్శిగా కందునూరి భగవాన్, ఉపాధ్యక్షులుగా వేగోళం అనిల్‌గౌడ్, ఉస్తేం వినయ్, కోశాధికారిగా పెగడ కిషన్, కార్యదర్శులుగా చొప్పరి అనిల్, కుదుల గౌతం, ఉస్తేం ప్రశాంత్, వడ్డబోయిన చాణిక్య, ప్రచార కార్యదర్శులుగా కోడూరి మహేశ్, కంకణాల రాజ్‌కుమార్, కార్యవర్గ సభ్యులుగా మ్యాడ గోండ రమేశ్, కందునూరి సదయ్య, కొల్లూరి కొమురయ్య, వేగోళం వినోద్ తదితరులు ఎన్నికయ్యారు.


మాట్లాడుతున్న ముత్యంరావు

అంగన్‌వాడీ కేంద్రాల సందర్శన


మాట్లాడుతున్న కందుల సంధ్యారాణి

గోదావరిఖనిటౌన్: జనగామ, జీఎంకాలనీ, తారకరామ్‌నగర్‌లోని అంగన్‌వాడీ కేంద్రాలను శుక్రవారం బీజేపీ రామగుండం మండల అధ్యక్షురాలు కందుల సంధ్యారాణి సందర్శించారు. కేంద్ర ప్రభుత్వం అంగన్వాడీ సెంటర్ల అభివృద్ధికి అమలు చేస్తున్న పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. నాయకులు బండారి శ్యామ్, మచ్చ విశ్వాస్, అంకరీ భరత్, రాధండి శ్రీనాథ్, గుండబోయిన సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

ఎత్తుకు తగ్గ బరువు ఉండాలి


సుల్తానాబాద్‌లోని అంగన్‌వాడీ సెంటర్‌లో మున్సిపల్ కమిషనర్

సుల్తానాబాద్: వయసుకు తగ్గ బరువుతోపాటు ఎత్తు ఉండాలని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ నియాజ్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో పౌష్టికాహార వారోత్సవాల్లో భాగంగా పిల్లలను పరిశీలించారు.

పాలకుర్తి: మండల పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో శుక్రవారం పిల్లల పెరుగుదల పర్యవేక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీవో రామ్మోహనాచారి, ఎంపీవో సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.